

## దేవుడి పేరుతో ఓట్లడిగే వారికి బుద్ధి చెబుదాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఎండ తాపానికి ముంజలు తిన్న నేతలు

4



## తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు

పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా

వేములవాడ రాజన్న ఆలయంలో పూజలు

5

TELANGANA CAPITAL సంపుటి: 01 సంచిక: 18

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | ఆదివారం 28 ఏప్రిల్ 2024 | పేజీలు 5





# ప్రవీణ్ రెడ్డి పయనమెటు..?

ఎంపీ టికెట్ ఇవ్వకపోవడంపై అలక

గుర్తింపు లేని పార్టీలో ఉండొద్దని అనుచరుల ఒత్తిడి

కమలం వైపు దృష్టి సారించాలంటూ సూచనలు

భవిష్యత్ కార్యాచరణపై అలిగిరెడ్డి ఫోకస్

ఈ ఎన్నికల్లో మద్దతు ఎవరికి..?

2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

కాంగ్రెస్ పార్టీపై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అలిగారా..? గుర్తింపు లేని పార్టీలో ఉండడం కంటే పార్టీ మారాలని ఆయన అనుచరులు ఒత్తిడి తెస్తున్నారా..? దాంతో ఆయన సైతం ఆలోచనలో పడ్డారా..? అనుచరుల సూచనలతో పార్టీ మారేందుకు రెడీ అయిపోతున్నారా..? ఒకవేళ పార్టీ మారితే ఎన్నికల ముందే జంప్ అవుతారా..? ఎన్నికలు ముగిసేవరకు వేచిచూస్తారా..? అసలు ప్రస్తుతం ప్రవీణ్ రెడ్డి పయనం ఎటు..? ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నడుస్తున్న టాక్ ఇది. టికెట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేయడంతో ఆయన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లుగా తెలుస్తోంది. చివరి వరకు ప్రవీణ్ రెడ్డి పేరు వినిపించినా చివరకు మొండి'చేయి' చూపడంతో నిరుత్సాహంలో పడ్డారు. ప్రవీణ్ రెడ్డికి హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉండడంతో.. ఒకవేళ ఆయన కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేయకుంటే అభ్యర్థి గెలుపు సైతం ప్రశ్నార్థకమే కానున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.



5

# ఫైటర్స్‌కు.. చీటర్స్, లూటర్స్‌కు మధ్య పోటీ

ప్రజలారా.. ఆలోచించి ఓటేయండి

కేసీఆర్ కలుగులో ఉన్న ఎలుకలాంటోడు..

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

ఈ ఎన్నికలు చీటర్స్, లూటర్స్‌కు.. ప్రజల కోసం పోరాడే ఫైటర్‌కు మధ్య జరుగుతున్నవి. గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య జరుగుతున్న పోటీ. ఎటువైపు ఉంటారో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలొచ్చినప్పుడు చుట్టపు చూపుగా వచ్చిపోయే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు.. ప్రజల కోసం నిత్యం పోరాడే గళానికి మధ్య జరుగుతున్న పోటీలో ఎటువైపు ఉంటారో ఆలోచించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం ఎస్సారార్ కళాశాల మైదానంలో సంజయ్ వాకర్స్‌ను కలిశారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com
2
www.telnganacapitalnews.com
కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | ఆదివారం 28 ఏప్రిల్ 2024

# ప్రవీణ్ రెడ్డి పయనమెటు..?

**ఎంపీ టికెట్ ఇవ్వకపోవడంపై అలక**

**గుర్తింపు లేని పార్టీలో ఉండొద్దని అనుచరుల ఒత్తిడి**

**కమలం వైపు దృష్టి సారించాలంటూ సూచనలు**

**భవిష్యత్ కార్యాచరణపై అలిగిరెడ్డి ఫోకస్**

**ఈ ఎన్నికల్లో ఆయన మద్దతు ఎవరికి..?**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీపై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అలిగారా..? గుర్తింపు లేని పార్టీలో ఉండడం కంటే పార్టీ మారాలని ఆయన అనుచరులు ఒత్తిడి తెస్తున్నారా..? దాంతో ఆయన సైతం ఆలోచనలో పడ్డారా..? అనుచరుల సూచనలతో పార్టీ మారేందుకు రెడీ అయిపోతున్నారా..? ఒకవేళ పార్టీ మారితే ఎన్నికల ముందే జంప్ అవుతారా..? ఎన్నికలు ముగిసేవరకు వేచిచూస్తారా..? అసలు ప్రస్తుతం ప్రవీణ్ రెడ్డి పయనం ఎటు..? ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నడుస్తున్న టాక్ ఇది. టికెట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేయడంతో ఆయన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లుగా తెలుస్తోంది. చివరి వరకు ప్రవీణ్ రెడ్డి పేరు వినిపించినా చివరకు మొండి'చేయి' చూపడంతో నిరుత్సాహంలో పడ్డారు. ప్రవీణ్ రెడ్డికి హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉండడంతో.. ఒకవేళ ఆయన కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేయకుంటే అభ్యర్థి గెలుపు సైతం ప్రశ్నార్థకమే కానున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ముందు నుంచి మోసపోవడమే..

అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి తొలిసారి 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి వి.లక్ష్మీకాంతరావుపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రవీణ్ రెడ్డి 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ చేతిలో ఓడిపోయారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా సీపీఐకి టికెట్ కేటాయించడంతో పోటీ చేసే అవకాశం రాలేదు. అప్పటి ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు 2019లో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో సైతం తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని గ్రహించిన ప్రవీణ్ రెడ్డిని అప్పటి పీసీసీ చీఫ్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు 2022లో తిరిగి సొంత గూటికి చేరారు. 2023 ఎన్నికల్లో అయినా పార్టీ టికెట్ ఇస్తుందని భావించారు. కానీ.. చివరి నిమిషంలో పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుంచి పోటీ చేస్తానంటూ అధిష్టానానికి రిక్వెస్ట్ పెట్టుకున్నారు. దాంతో ఆ సమయంలో అధిష్టానం ఆయనను బుజ్జగించింది. ఎట్టకేలకు పొన్నం ప్రభాకర్‌కే టికెట్ ఇచ్చి బరిలోకి దింపింది. ఆ సమయంలో ప్రవీణ్ రెడ్డికి కరీంనగర్ ఎంపీ టికెట్ హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు.

## గౌరవం లేని చోట ఉండటం ఎందుకు?

ప్రవీణ్ రెడ్డి చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఒకసారి పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లోనూ పార్టీ టికెట్ ఆశించగా.. పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించారు. ఈసారి కూడా టికెట్ ఆశిస్తే ముందు నుంచి నియోజకవర్గాన్ని పట్టుకుని ఉన్న తనకు ఇవ్వకపోవడంపై మనస్థాపానికి గురయ్యారు. దాంతో అతనికి పార్టీలో తగిన గుర్తింపు లేకుండా పోయిందని ప్రచారం జరుగుతోంది. ఆయన కార్యకర్తలు కూడా పార్టీ అధిష్టానంపై గుస్సాతో ఉన్నట్లు చెప్తున్నారు. ఎన్నిసార్లు మోసపోతాం.. పార్టీ మారుదాం అంటూ ప్రవీణ్ రెడ్డిపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో కూడా గతంలో ఇలానే మోసం చేశారని.. ప్రస్తుతం కాంగ్రెస్‌లో కూడా మోసపోయామని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. కార్యకర్తల నిర్ణయం ప్రకారం ప్రవీణ్ రెడ్డి కూడా పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మోసం చేయగా ఇప్పుడు ఆయన బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆయన అనుచరులు సైతం కమలం దిశగా ఆలోచన చేయమన్నట్లు సూచించినట్లు సమాచారం. ఆయనను పార్టీలోకి చేర్చుకునేందుకు బీజేపీ నేతలు సైతం తీవ్రస్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో పట్టున్న నాయకుడు..

రెండు నియోజకవర్గాల్లో పట్టున్న, మచ్చ లేని లీడర్ ప్రవీణ్ రెడ్డి ముందు నుంచి క్లీన్ ఈమేజీతోనే ఉన్నారు. అన్ని సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఇంతవరకు ఆయనపై ఎలాంటి అవినీతి, అక్రమాల మరక లేదు. దీనికితోడు హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో తనకంటూ ఒక ప్రత్యేకత ఉంది. మచ్చలేని నాయకుడిగా పేరుగాంచారు. ఆ రెండు నియోజకవర్గాల్లోనూ మంచిపట్టు ఉంది. ఒకవేళ ప్రవీణ్ రెడ్డి పార్టీ మారితే.. కాంగ్రెస్ పార్టీకి ఆ రెండు నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు కోల్పోవడం ఖాయమనే ప్రచారం కూడా నడుస్తోంది. దశాబ్దాల కాలంగా ఆయన ముల్కనూర్ సొసైటీకి చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఆ రెండు నియోజకవర్గాలలో ఆయన అనుచరవర్గం భారీగానే ఉంది. ఈ నేపథ్యంలో ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇస్తారా అనేది సస్పెన్స్‌గానే ఉంది. ఇటీవల తమకు మద్దతు తెలుపాలంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సైతం ప్రవీణ్ రెడ్డిని కలిశారు. కానీ.. ఆయన నుంచి పెద్దగా పాజిటివ్ రాలేదన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

## గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చివరి వరకు సస్పెన్స్

గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కరీంనగర్ అసెంబ్లీ నియోజికవర్గంకి అభ్యర్థిని ప్రకటించడంలో చాలా జాప్యం చేశారు. చివరకు పక్క పార్టీలో జెడ్పీటీసీ, సర్పంచ్‌గా ఉన్న వ్యక్తికి టికెట్ కేటాయించారు. మొదటి నుండి పార్టీ పట్టుకుని ఉన్న కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి లాంటి వారు మంది ఉన్నారు. వారు అప్పటి అభ్యర్థిపై భూ కబ్జా కేసులు ఉన్నాయని అతనిని అభ్యర్థి గా ఉంచితే తప్పని సరిగా ఓటమి పాలవుతామని ఎన్ని సార్లు చెప్పినా అధిష్టానం వినలేదు. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి పోలింగ్ ఏజెంట్లను సైతం నియమించుకోకపోయారు. పార్టీ ఫండ్ కూడా ఖర్చుచేయలేదని విమర్శలు చేశారు.

## కరీంనగర్ ఎంపీ స్థానానికి నోచుకోని రెడ్డిలు!

ఉమ్మడి జిల్లాలో పదమూడు నియోజిక వర్గాల్లో ఒక్కటంటే ఒక్కటే రెడ్డి ఎమ్మెల్యే ఉన్నారు. నలుగురు వెలమ ఎమ్మెల్యేలు ఉన్నారు. నాలుగు నియోజకవర్గాలు రిజర్వేషన్ కాగా మిగితా వాటిల్లో బీసీ, బ్రాహ్మణ, సింగ్‌లు ఉన్నారు. కానీ ఒకప్పటితో పోల్చుకుంటే రెడ్డిలు ఉమ్మడి జిల్లాలో పట్టు కోల్పోతున్నారని రెడ్డి సంఘం నాయకులు అంటున్నారు. ఈ సారైన కరీంనగర్ ఎంపీ కల నెరవర్చుకుందామనుకుంటే మళ్లీ భంగపాటే ఎదురైంది. దీంతో కొంత నిరాశతో ఉన్నారు. వారిని మచ్చిక చేసుకోకుంటే రాజకీయ పార్టీలకు పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు. దీనికితోడు కరీంనగర్ పార్లమెంటు 1952లో ఏర్పాటైంది. అప్పటి నుంచి ఈ పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క బద్దం ఎల్లారెడ్డి మినహా ఇంతవరకు రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు ఎంపీ అవ్వలేదు. కనీసం ఈసారైనా ప్రవీణ్ రెడ్డి ప్రాతినిధ్యంతో ఆ కల నెరవేరుతుందని అంతా భావించారు. కానీ.. అధిష్టానం చివరి నిమిషంలో వెలిచాలకు టికెట్ ఇవ్వడంతో.. ఇప్పుడు ఆ సామాజిక వర్గం నేతలంతా గుర్రుతో ఉన్నట్లు సమాచారం. ఈసారి ప్రవీణ్ రెడ్డికి టికెట్ వస్తుందని.. తప్పనిసరిగా గెలిపించుకోవాలని వారంతా ఏకతాటిపై ఉన్నారు. పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక ఇప్పుడు వారంతా తమ నిర్ణయాన్ని మార్చుకొని కాంగ్రెస్ అభ్యర్థికి కాకుండా ఇతర పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని అనుకున్నట్లు సమాచారం.




# అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను గద్దె దించాలి

**మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను, కేంద్రానివి మరో ఐదు గ్యారంటీలని అన్నారు.. వాటిలో ఏ ఒక్కటి సరిగా అమలు కావడం లేదని.. ఒక ఆర్టీసీ మాత్రమే నడుస్తోందని.. అది కూడా పార్లమెంట్ ఎన్నికల వరకే ఉంటుందని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కోరారు. ఆర్టీసీ వారికి ఒక్కనెల మాత్రమే డబ్బులు చెల్లించారని, మిగతాది చెల్లించలేదని, ఇది నిజమా కాదా అని ఆయన ప్రశ్నించారు. బిజెపితో కుమ్మక్కై బిజెపి గెలుపు కోసం ఏ మాత్రం పరిచయం లేని, అవగాహన లేని వ్యక్తికి టికెట్ కేటాయించింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. టికెట్ కేటాయింపులో ఎవరెవరికి ఎన్నెన్ని ముడుపులు ముట్టాయో తేల్చి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో సరియైన వ్యక్తి, తెలంగాణ కోసం పోరాడిన యోధుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాత్రమేనని చెప్పారు. ప్రజల కోసమే నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉన్న వినోద్ కుమార్ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని తేల్చి చెప్పారు. తనపై స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇది ఎమ్మెల్యే స్థాయికి తగదని, తాను మార్కెట్ రేట్ ప్రకారంగా తన కొడుకు పేరు మీద 8 లక్షల 75 వేల రూపాయలు చెల్లించి 15 ఎకరాల భూమిని కొన్నానని, ధరణిలో కూడా ఉందని అన్నారు. తనకు ఎమ్మార్వో కార్యాలయం ద్వారా నోటీసులు వచ్చాయని అనటం సరికాదని, తన పక్కనున్న సర్వే నంబర్ల వారు భూమిని కొలుసుకునేందుకు తను కూడా ఉండాలని నోటీసు ఇచ్చారు తప్ప తన భూమిపై కాదని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కొరకే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. మండల కేంద్రమైన బెజ్జంకిలో ఎమ్మెల్యే అనుచరులు ఇసుక మాఫియాను నడుపుతున్నారని అసైన్డ్ భూమిని పట్టా చేసి ఆయన అనుచరులు ఆరెకరాల భూమిని అమ్ముకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆయనతోపాటుగా బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్, మండల పార్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, కచ్చు రాజయ్య, గుబిరే మల్లేశం, మహేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, రవి, ఏల శేఖర్ బాబు, నరేష్, బిగుల్ల మోహన్ తదితరులు ఉన్నారు.

# పైసా కోసం చూస్తే పరువు పోయేంత పనైంది

**ఏసీబీకి అడ్డంగా దొరికిన సబ్ రిజిస్టర్**

**కోర్టులో హాజరు పరుస్తామన్న డి.ఎస్.పి రమణమూర్తి**



**తెలంగాణ క్యాపిటల్, గంగాధర:** అక్రమంగా వచ్చే సుమ్మే కదా అని ఆశపడితే ఆయన పరువు పోయేంత పని అయింది. గంగాధర మండలం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో అధికారుల్లో వణుకు పుడుతుంది. డి.ఎస్.పి రమణమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకంపేట గ్రామానికి చెందిన కొక్కుల అజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామ శివారు సర్వే నెంబర్ 131 లో 486.42 చదరపు గజాల భూమిని తన తండ్రి అయిన కుక్కల రాజేశం నుండి గిఫ్ట్ డీల్ చేయించాలని రెండు రోజుల క్రితం గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించగా గంగాధర కు చెందిన తన మిత్రుడు ఆకులు అజయ్ ద్వారా ఇన్చార్జ్ సభ్య రిజిస్టర్ శివరాం సురేష్ బాబును సంప్రదించారు. గిఫ్ట్ డిడ్ చేయడానికి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ పదివేల రూపాయలు డిమాండ్ చేయగా అంజయ్య ఏమి తోచలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అనంతరం శనివారం సబ్ రిజిస్టర్ సూచనల మేరకు పదివేల రూపాయలను ఆఫీస్ సబార్డినేట్ పనిచేస్తున్న కొత్తకొండ శ్రీధర్ కు ఇచ్చాడు. దీంతో ఏసీబీ అధికారులు కార్యాలయం పై దాడి చేసి అధికారులను పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని డిఎస్పి రమణామూర్తి తెలిపారు. లంచం తీసుకునే అధికారులు మరొకరి ద్వారా డబ్బులు తీసుకునే ప్రక్రియ మొదలుపెట్టడంతో వారితో పాటుగా మరి కొంతమంది అధికారులు బలవుతున్నారు. ఇంచార్జ్ ఎస్ ఆర్ ఓ సురేష్ లంచం డబ్బులు తీసుకుంటూ అవుట్సోర్సింగ్ ఉద్యోగి, శ్రీధర్ కూడా ఇరుక్కోవడంతో కుటుంబ పోషణ కోసం అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగం చేస్తున్న నిరుద్యోగులు అధికారుల కనుసన్నల్లో దారి తప్పుతుండడమే వారి పాలిట శాపంగా మారిందని గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయ కథ చూస్తే అర్థమవుతుంది.

# మే డే స్ఫూర్తితో హక్కులను కాపాడుకుందాం..

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** మే డే స్ఫూర్తితో కార్మిక రక్షణ కోసం కార్మికులు పోరాడాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కనకిరెడ్డి బుచ్చన్న యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ కార్మికులంతా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో ఏఐటీయూసీ ముందుకు సాగుతోందన్నారు. కార్మిక హక్కులు కాపాడాలంటే పెట్టుబడిదారుల పాలనను అంతం చేద్దాం బిజెపిని ఓడిద్దాం దేశ రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల ఆగయ్య, ఓర్సు కొమురయ్య కేంసారం శ్రీనివాస్,ఎస్కే సుల్తాన్, దానవేణి రమేష్ , మేకల కుమార్, సంపత్, సురేందర్ రెడ్డి, నడిగడ్డ సంపత్, పింగి రవి, అల్లపు బాలయ్య, బొంతల ఎల్లయ్య పాల్గొన్నారు.

# తనిఖీల్లో లక్ష రూపాయలు పట్టివేత

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున బెజ్జంకి మండల పోలీసులు వివిధ ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఇరువురు వ్యక్తుల నుండి 1,06,140 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదును తదుపరి చర్యల నిమిత్తం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ వారికి అప్పగించినట్లు సిద్దిపేట రూరల్ సీఐ ఎం.శ్రీనివాస్, బెజ్జంకి ఎస్సై జె.కృష్ణారెడ్డి తెలిపారు. వారితోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



www.telnganacapitalnews.com
కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | ఆదివారం 28 ఏప్రిల్ 2024
3
TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com





# కరీంనగర్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తెస్తా

**బండి సంజయ్ మతరాజకీయాలు తప్ప.. పనిచేసింది లేదు**

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్**

**తెలంగాణ క్యాపిటల్, జమ్మికుంట:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లేసి తనను గెలిపిస్తే ఐదేళ్లలో కరీంనగర్ కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌తోపాటు ట్రిబుల్ ఐటీ, నవోదయ పాఠశాలలు తెచ్చి విద్యాహబ్ గా తీర్చిదిద్దుతానని...ప్రజలు ఐదేళ్లు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతానని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణములో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారితో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి 2019వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్‌కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. టీటీడీ నుంచి ₹25 కోట్ల నిధులు తెచ్చి పది ఎకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం గారడీ మాటలు..అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేస్తున్నారని...కాంగ్రెస్ ను నమ్మి ప్రజలు ఆగమైపోయారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్. మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కేడిసీసీ బీ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ సైనికునిగా ఎంఎస్ఆర్ ప్రస్థానం..

**డీసీసీ ప్రెసిడెంట్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షుడు, కరీంనగర్ ముద్దుబిడ్డ యం.సత్యనారాయణ రావు వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఎమ్మెస్సార్ మనవడు మేనేని రోహిత్ రావుతోపాటు పలువురు నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ.. ఎమ్మెస్సార్ ఒక కాంగ్రెస్ సైనికునిగా కరీంనగర్ జిల్లాలో ప్రస్థానం కొనసాగించి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అదే విధంగా ఎంపీగా, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి అని కొనియాడారు. వారు ఎంతోమంది నాయకులను తయారు చేసి, ఈ జిల్లాలో ఎంతోమంది నాయకులకు, కాంగ్రెస్ పార్టీకి దశా దిశానిర్దేశం చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, రోహిత్ రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, రహమతు హుస్సేన్, చర్ల పద్మ, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, పులి అంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్, కొరవి అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, వెన్న రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామాకు హరీష్ రావు సిద్ధం.. రేవంత్ రెడ్డి సిద్ధమా..?

**హౌలా పనులు, హవాలా దందాలకు**
**కేరాఫ్ అడ్రస్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వెంకట్ రెడ్డి**
**నాకే రాయబారం పంపాడు**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**




**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం ఆగస్టు 15 తేదీలోపు 6 గ్యారంటీలు అమలు చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఏ పద్ధతిలో రాజీనామా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని, హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయించడానికి సిద్ధమా అని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి కాగానే అహంకారం పెరిగిందని, మంత్రి హోదాలో కాకుండా మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సబ్జెక్టు లేని సన్నాసి ఎవరన్నా ఉన్నారంటే అది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక జోకర్ బ్రోకర్ తాగుబోతు అని అన్నారు. హౌలా పనులు హవాలా దందాలకు కెరఫ్ అడ్రస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాటను తప్పారని మరోసారి ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పడంతో ప్రజల తరఫున హరీష్ రావు నిలబడి ఆగస్టు 15లోగా గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమని అమర వీరుల స్తూపం వద్ద రాజీనామా లేక ఇచ్చారని అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా చేయడానికి సిద్ధమా అని సవాల్ విసరడంలో తప్పేమిటని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నిజంగా ఆరు గ్యారంటీలు అమలు చేసే సత్తా ఉంటే సవాళ్లు ఎందుకు స్వీకరించలేదో చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుబంధు పేరిట ముఖ్యమంత్రి మోసం చేశారని, మిగిలిన గ్యారెంటీ ల విషయంలో కూడా ఆడపడుచులతోపాటు నిరుద్యోగులను తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వద్ద 22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని కెసిఆర్ తో మాట్లాడితే తానే ముఖ్యమంత్రి అవుతానని ఒక వ్యక్తితో స్వయంగా తనకే రాయబారం పంపారని అన్నారు. అయినప్పటికీ ఆయన మాటలను పట్టించుకోలేదని ఆయన పూటకో మాట మాట్లాడతారని తెలిసి ఆ మాటను పరిగణలోకి తీసుకోలేదు అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయనను ఆసుపత్రిలో చూపించాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడితేనే మిగిలిన గ్యారంటీలు అమలు అవుతాయి అన్నారు. హరీష్ రావు ను చూసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనిచేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ నాయకులంతా పార్టీతోపాటు ప్రజలకు ముమ్మాటికి పని మనుషులమేనని ఆయన అన్నారు. మరి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓనరా చెప్పాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా ఉండి కెసిఆర్ అమలు చేసిన రోడ్లను రద్దు చేస్తూ రావడమేనా అభివృద్ధి అంటే అని ఆయాన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిల్ రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ ఎంపీపీ రాణిసురేందర్ రెడ్డి, పీఏసీఎస్ కొండల్ రెడ్డి, నాయకులు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక ఒకరి ఆత్మహత్య



**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** తీసుకున్న లోన్లు తీర్చలేక, అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. బెజ్జంకి మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన కొరుకొప్పుల సత్తయ్య (50) శుక్రవారం మధ్యాహ్నం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటహుటిన సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి చనిపోయాడు. మృతుని కుమారుడు హరీష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై జె.కృష్ణారెడ్డి తెలిపారు. మృతునికి భార్య శోభ, ముగ్గురు కుమారులు ఉన్నారు.



# గ్యారెంటీలను అమలు చేస్తాం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మాట తప్పదని చేసి తీరుతుందని, ఇచ్చిన అన్ని గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేసి తీరుతామని, ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం బెజ్జంకి మండల కేంద్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చేరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ బెజ్జంకి మండల వాసిగా చెప్పుకునే తన్నీరు హరీష్ రావు లోకల్ అని చెప్పుకోవడానికి బెజ్జంకి మండలాన్ని బలవంతంగా సిద్దిపేటలో కలుపుకున్నారని అన్నారు. దానిని తిరిగి పార్లమెంటు ఎన్నికల అనంతరం కరీంనగర్ జిల్లాలో కలుపుతామని చెప్పారు. రాబోయే వర్షాకాలంలో వరి ధాన్యానికి మద్దతు ధర 500 రూపాయలను తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీల అనుమతులను గత సంవత్సరం సెప్టెంబర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం బీఆర్ఎస్ హటావో తెలంగాణ బచావో అని కాంగ్రెస్ పార్టీ నినాదం ఇస్తే బీఆర్ఎస్ ను రాష్ట్ర ప్రజలు ఓడించారని, ఇప్పుడు బిజెపి హటావో భారత్ బచావో అనే నినాదాన్ని బిజెపిని ఓడించి దేశాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ దేవుని పటాలతో ఓట్లు వేయరని అభివృద్ధి పథకాలను చూపెట్టాలని అభివృద్ధి చేసి చూపాలని అది కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

## నేడు బీఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశం

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మానకొండూరు నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అలుగునూర్‌లోని లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు బెజ్జంకి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు హాజరుకానున్నారని తెలిపారు. బెజ్జంకి మండలంలోని ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు గ్రామ, మండల శాఖల, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## వేసవి తరగతులు నిర్వహిస్తున్న కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పదో తరగతి ఫలితాలు రాకముందే, నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో మొదటి, రెండవ సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్న నారాయణ, ట్రినిటీ, ఎస్ఆర్, రీసొనెన్స్, శ్రీ చైతన్య, ఆకాష్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, యుగేంధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వకముందే తరగతులను ప్రారంభించి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని అన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడం వలన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ కళాశాలపై విచారణ జరిపి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com
4
www.telnganacapitalnews.com
కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | ఆదివారం 28 ఏప్రిల్ 2024



# దేవుడి ఫొటోతో ఓట్లడిగే వారికి బుద్ధి చెబుదాం

## ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతాం

## కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించండి

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ క్యాపిటల్, జగిత్యాల:** 'రాముడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. దేవుడు ఫొటో చూపించి ఓట్లు అడిగేవారికి బుద్ధి చెబుదాం. మాట తప్పని పార్టీ కాంగ్రెస్ మాత్రమే. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపిస్తే మనందరికీ కొండంత అండగా ఉంటారు' అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని అమలు చేసిందని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే ఆరు హామీల్లో 5 హామీలను ప్రారంభించిందని చెప్పారు. పార్లమెంటు ఎన్నికలు పూర్తయిన తరువాత నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని, నాలుగు వేల రూపాయల పింఛన్, మహాలక్ష్మి పథకం కింద మహిళా సోదరీమణులకు 2500 ఇస్తామన్నారు. హామీలు అమలు



చేయలేదని విమర్శిస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధి ఉండాలని అన్నారు. అలాగే.. భీమారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరి ఆశీర్వాదంతో తాను హుస్నాబాద్ శాసనసభ్యుడిగా, ఆది శ్రీనివాస్ వేములవాడ శాసనసభ్యుడిగా గెలిచారని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ఆలోచన చేయాలని కోరారు. మోత్కరావుపేటచందుర్తి రోడ్డు కోసం ఎండల్లో పాదయాత్ర చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టుకి శంఖుస్థాపన చేశారు.. అది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు. కలికోట ప్రాజెక్ట్ పూర్తి చేసి కాలువల ద్వారా మన పొలాల్లోకి నీళ్ళు తీసుకొచ్చే బాధ్యత కాంగ్రెస్ ది అని చెప్పారు. 200414 మధ్య వైఎస్ఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అప్పుడు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేశామని తెలిపారు.

# చేనేత కార్మికులను కాంగ్రెస్ ఆదుకుంటుంది

## నేతన్నల ఆత్మహత్యలు దురదృష్టకరం

## చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటాం


## నేతన్నలకు ఉపాధి పెంచుతాం

## ప్రభుత్వం మంచి పాలసీ సిద్ధం చేసింది

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ

**తెలంగాణ క్యాపిటల్, సిరిసిల్ల:** నేతన్నల ఆత్మహత్యలు దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఏఐసీసీ సెక్రెటరీలు రోహిత్ చౌదరి, విష్ణు నాథ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి సిరిసిల్ల డీసీసీ కార్యాయలంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. సిరిసిల్లలో జరుగుతున్న పరిణామాలు నేతన్నలతో మాట్లాడడానికి వచ్చినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు శవరాజకీయాలు చేసే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే 'ఆత్మహత్యలు వద్దుబతకడం ముద్దు' అని చెప్పామని.. తమ ప్రభుత్వం మీద పెట్టిన బకాయిలన్నింటినీ తీరుస్తున్నామని చెప్పారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయచ్చు.. ముందు నేతన్నలను ధైర్యంగా ఉంచే ప్రయత్నం చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి కేవలం బతుకమ్మ చీరల మీదే ధ్యాస ఉండేదని, జీఓ 1 ద్వారా బట్టలు ఆర్డర్ ఇవ్వడానికి గతంలో కంటే అదనంగా ఇచ్చేలా తమ పాలసీ ఉంటుందని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ఆగిందని, ప్రభుత్వం మంచి పాలసీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా ఉన్నారని, ప్రొడక్ట్ పెంచుతామని, వారికి అధిక పని కల్పిస్తామని భరోసా ఇచ్చారు. సిరిసిల్ల వస్త్రాలకు మార్కెటింగ్ చేయడానికి అవసరమైతే హైదరాబాద్‌లో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. చేనేత మీద 12 శాతం జీఎస్టీ విధించినా ఇక్కడి ఎంపీ స్పందించలేదన్నారు. ఈ 5 సంవత్సరాల్లో బండి సంజయ్ చేనేత కార్మికులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో 12 వేల అంత్యోదయ కార్డులు ఉండేవని, వాటిని ఎందుకు రద్దు చేశారని అడిగారు. దయచేసి ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని చేనేత కార్మికులను విజ్ఞప్తి చేశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు అడిచర్ల సాయికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయికుమార్ కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామని, వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# ఎమ్మెస్సార్‌కు ఘన నివాళి

**తెలంగాణ క్యాపిటల్, రామడుగు:** మాజీ మంత్రి ఎం.సత్యనారాయణ రావు మూడో వర్ధంతి సందర్భంగా రామడుగు మండలం వెదిర ఎమ్మెస్సార్ స్వగ్రామంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమల్లయ్య మాట్లాడుతూ దేశంలో మతతత్వ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని దళితులకు ముస్లింలకు భద్రత లేకుండా పోయిందని, అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ్కో బచావో అనే నినాదంతో దివంగత మాజీ మంత్రి ఎంఎస్ఆర్ పోరాట స్పూర్తితో ముందుకెళ్లాలని దళిత ముస్లిం సమాజాన్ని రాజ మల్లయ్య కోరారు. ఫాసిస్టు పాలనకు ధోరణికి వ్యతిరేకంగా మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా దివంగత మాజీ మంత్రి ఎంఎస్ఆర్ కృషి చేశారని సబ్బండ వర్గాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ఆయన కృషి చేశారని గుర్తు చేశారు దివంగత ఎమ్మెస్సార్ సేవలు కరీంనగర్ జిల్లాకు చిరస్మరణీయమని కరీంనగర్ ప్రజల గుండెల్లో ఎమ్మెస్సార్ చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. అందుకే కుంభకోణాల టిఆర్ఎస్ పార్టీని మతతత్వ రాజకీయాలకు పాల్పడే దేవుని ఓట్లతో పబ్బం గడుపుకునే బిజెపి పార్టీని సమూలంగా ప్రజలు బొందపెట్టినప్పుడే దేశంలో కాంగ్రెస్ పార్టీ పాలనకు బీజం వేయాల్సిన సమయం ఆసన్నమైందని లేకుంటే బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ఎస్సీలు, ఎస్టీలు బీసీలు ముస్లింలు తీవ్ర ఇబ్బందులకు గురవడంతో పాటు మానవ మనుగడకే ప్రమాదకరంగా బిజెపి పాలన భవిష్యత్ తరాలకు ఉండబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి అంజయ్య, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు గుమ్మడి రాము, గౌడ సంఘం అధ్యక్షుడు పొడిటి శంకర్ గౌడ్, బూత్ అధ్యక్షుడు షాబుద్దిన్, శుక్రోద్దీన్, శ్రీహరి, మల్లవ్వ, బుచ్చవ్వ, లక్ష్మీ, దేవేంద్ర, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ కోరాలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** నగరంలోని జాన్సన్ కోరా పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. దీంతో పాటు 202324 పరిక్షల్లో వివిధ రకాల ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోగ్రెస్ డేని నిర్వహించారు. మందుగా పాఠశాల చైర్మన్ మహపాల్ రెడ్డి, డైరెక్టర్లు వీరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొమెంటోలు, మెడల్స్ ప్రదానం చేశారు. ఐఐటి, సైన్స్ ఫెయిర్, మ్యాథమెటిక్స్ ఫెయిర్‌లో గెలుపొందున విద్యార్థులకు ఒలంపియాడ్, అత్యధికి హజరైన వారికి బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో సంహాచలం హరిక్రిష్ణ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియచేశారు.






# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్, చింతల కిషన్ పటేల్ డిస్టిక్ చైర్ పర్సన్ హంగర్ రిలీఫ్ లయన్స్, ఇంటర్నేషనల్ డిస్టిక్ 320జి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో శనివారం 103 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. బొమ్మకల్ గ్రామానికి చెందిన పాదం రాజేశ్వరి, సబ్బని లక్ష్మి, సర్వ సాలవ్వ, మరి ఐలవ్వతోపాటు 103 మందికి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ కొల అన్నారెడ్డి సహకారంతో శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. పాలు, పండ్లు, బ్రెడ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పాల్గొన్నారు.

# విద్యుత్ పోల్స్ వివరాలు అందజేయాలి

**తెలంగాణ క్యాపిటల్, పెద్దపల్లి:** ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలను అందజేయాలని టిఎస్ఎన్‌పిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ విద్యుత్ సంస్థ వారి పోల్స్ వాడుతున్నందున ఒక్కో పోల్‌కు పట్టణ ప్రాంతాలలో 20 రూపాయలు, గ్రామీణ ప్రాంతాలలో 15 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, సంబంధిత సెక్షన్ ఆఫీసుకు వచ్చి వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యుత్ సిబ్బందితో కలిసి ఉమ్మడి సర్వేలో పాల్గొని సరైన పోల్స్ లెక్కించేటట్లు చూడాలని బి.సుదర్శనం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

TELANGANA CAPITAL-27-04_Dummy Final.qxd 4/27/2024 10:56 PM Page 5



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com





# ఫైటర్స్‌కు.. చీటర్స్, లూటర్స్‌కు మధ్య పోటీ

**గరీబోళ్ల బిడ్డకు..**
**గడీల వారసులకు మధ్య పోటీ**

**ప్రజలారా.. ఆలోచించి ఓటేయండి**

**ముస్లింల పార్టీ కాంగ్రెస్..**
**హిందుత్వ టీం బీజేపీ**

**కేసీఆర్ కలుగులో ఉన్న ఎలుకలాంటోడు..**

**ఎన్నికలప్పుడే బయటకొస్తడు..**
**ఆ తరువాత ఫాంహౌజ్‌కే పరిమితం**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,**
**కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్**

**ఎస్సారార్ కాలేజీ గ్రౌండ్‌లో**
**వాకర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారం**

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** 'ఈ ఎన్నికలు చీటర్స్, లూటర్స్‌కు.. ప్రజల కోసం పోరాడే ఫైటర్‌కు మధ్య జరుగుతున్నవి. గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య జరుగుతున్న పోటీ. ఎటువైపు ఉంటారో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలొచ్చినప్పుడు చుట్టపు చూపుగా వచ్చిపోయే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు.. ప్రజల కోసం నిత్యం పోరాడే గళానికి మధ్య జరుగుతున్న పోటీలో ఎటువైపు ఉంటారో ఆలోచించుకోవాలని కోరారు. బీజేపీని పాకిస్తాన్ టీంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించడంపైనా తనదైన శైలిలో తిప్పికొట్టారు. 'ఎన్నికల్లో ఓడపోతామనే భయంతోనే ముస్లిం ఓట్లను కొల్లగొట్టేందుకు తమది ముస్లింల పార్టీ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావే చెబుతున్నారంటే ఎవరిది పాకిస్తాన్ జట్టో ప్రజలకు అర్థమైందన్నారు. బీజేపీ భారతీయ ఆత్మ అని, హిందుత్వ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న పార్టీ అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానానికి వచ్చిన బండి సంజయ్ వాకర్స్‌ను కలిశారు. గ్రౌండ్ మొత్తం కలియ తిరుగుతూ వాకర్స్‌ను కలుస్తూ బీజేపీకి ఓటేయాలని అభ్యర్థించారు. యువతతో కలిసి కాసేపు క్రికెట్, వాలీబాల్ ఆడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరును ఎండగట్టారు. కరీంనగర్ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులపై తనదైన శైలిలో పంచ్ లు విసిరారు. దేశవ్యాప్తంగా 2 విడతల పోలింగ్ ముగిసినయ్. బీజేపీకి అనుకూల ఫలితాలు వస్తున్నట్లు పోలింగ్ సరళి అర్థమైతుంది. బీజేపీ సొంతంగా 370, ఎన్డీఏ కూటమితో కలిసి 400కుపైగా స్థానాలతో మళ్లీ మోదీ హ్యాట్రిక్ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నరు. నాకు ఓటేసి గెలిపిస్తే దాదాపు రూ.12 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన. స్వయంగా ప్రధాని చేతుల మీదుగా జాతీయ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టిన' అని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఒక్కటై తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నాయని అన్నారు. మోదీపట్ల అసభ్య పద జాలంతో విమర్శలు చేస్తుండటాన్ని కరీంనగర్ సమాజం గుర్తించాలని కోరారు. కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా ఓట్ల కోసం బీజేపీని పాకిస్తాన్ జట్టుతో పోల్చుతున్నరని అన్నారు. కాంగ్రెస్ ముస్లింల పార్టీ అని, ఆ ఓట్లతోనే అధికారంలోకి వస్తోందని ఆ పార్టీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బహిరంగంగానే ప్రకటనలిస్తున్నారంటేనే అర్థం చేసుకోవాలన్నారు. పాకిస్తాన్ పార్టీయా? బీజేపీయా? మీరే ఆలోచించాలన్నారు. బీజేపీ హిందుత్వ సిద్ధాంతాన్ని అమలు చేసే పార్టీ అని చెప్పారు. ఆ అభ్యర్థులిద్దరూ చుట్టపు చూపుగా వచ్చిపోయే వారని, అభివృద్ధి నిరోధకులని, ప్రజా సమస్యలపై ఏనాడూ పోరాడని నాయకులని అన్నారు.

## కాంగ్రెస్ నేతలరా.. ఎందుకీ డ్రామాలు...?

రుణమాఫీపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరుపై ఎంపీ సంజయ్ విరుచుకుపడ్డారు. 6 గ్యారంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇరు పార్టీల నేతల డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలకు బండి సవాల్ విసిరారు. 'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు.. అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నరు. నేను మీకు సవాల్ చేస్తున్నా. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే నేను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమే. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా?''అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్ ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే.. వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. శనివారం ఎంపీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సోదరుడు కోడూరు మహేందర్ గౌడ్‌తోపాటు తెలంగాణ ఉద్యమకారుడు కుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయా నేతలతోపాటు మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్‌లతో కలిసి మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అలాగే.. వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులు చిట్యాల సురేష్, కొప్పెర లింగారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆ పార్టీ నాయకులు బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, కరండ్ల మధుకర్‌లతో కలిసి ఎంపీ కార్యాలయానికి విచ్చేసిన ఆయా నేతలు సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.



## మల్లన్న స్వామికి మొక్కులు

**తెలంగాణ క్యాపిటల్, మెట్‌పల్లి:** పెద్దాపూర్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ మల్లన్న స్వామికి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ శనివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి మొక్కులు చెల్లించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టిలింగం, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, నాయకులు జెఎన్ వెంకట్, చెన్నమనేని శ్రీనివాసరావు, నేరెళ్ల దేవేందర్ తదితరులు ఉన్నారు.



## తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**

**తెలంగాణ క్యాపిటల్, వేములవాడ:** ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మిషన్ భగీరథ శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. శనివారం సిరిసిల్ల జిల్లాలోని రుద్రవరంఇంటెక్ వెల్, అగ్రహారం నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి, మిషన్ భగీరథ ఈఎన్సి కృపాకర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేరు జలాశయంలో నీటి నిలువ పూర్తిస్థాయి సామర్థ్యం 27.50 టీఎంసీ గాను ప్రస్తుతం 5.90 టీఎంసీకి తగ్గడం వలన ఈ వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు, ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీతి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రస్తుతం ఈ వేసవి కాలం మిషన్ భగీరథకు మూడు నేలల కాలానికి 0.36 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని, ప్రస్తుతం జలాశయంలో తాగునీటి కోసం మొతం 4 టిఎంసీల వరకు లభ్యత ఉందని తెలిపారు. అనంతరం రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అదనపు కలెక్టర్ గౌతమి పూజారి, మిషన్ భగీరథ, సిఇ అమరేంద్ర, ఎస్ ఈ రవీందర్, ఈఈలు విజయ్ కుమార్, జానకి, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, స్థానిక తహసిల్దార్ మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు సకాలంలో అందించాలి

**తెలంగాణ క్యాపిటల్, సిరిసిల్ల:** నిర్దేశిత మెరుగైన వైద్య సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.



శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై రివ్యూ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీలలో పోషక లోపాలను, అనేమియా నివారణ తొలగించే దిశగా ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధిక ప్రసవాలు జరిగే విధంగా వైద్య సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా మహిళలకు క్యాన్సర్ పరీక్షలు, మెడికల్ క్యాంపుల ద్వారా దంత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి చికిత్స అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ. డా.సుమన్ మోహన్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డా.సంతోష్, ఉప వైద్యాధికారులు డా.రజిత, డా.శ్రీరాములు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**తెలంగాణ క్యాపిటల్, జూలపల్లి:** రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని



రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, వెంకట్రావుపల్లి, ఎలిగేడు మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లను, రసీదులను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జూలపల్లి, ఎలిగేడు తహసిల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.